21.11.2020,

అమరావతి.

# ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా 4 ఫిషింగ్ హార్బర్లు, 25 ఆక్వా హబ్‌లకు క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

## ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లో మత్స్యకారులు, ఆక్వా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్.

లక్ష్మయ్య, మత్స్యకారుడు, మంచినీళ్లపేట, శ్రీకాకుళం.

మీరు అప్పుడు పాదయాత్రలో అన్నారు నేను ఉన్నాను, నేను విన్నాను అని.

ఎస్ సార్ మీరు ఉన్నారు, అందుకే తక్కువ టైంలో మా చేతికి రూ.10వేలు వచ్చాయి.

మీరు చిన్న కర్ర తెప్పలను కూడా గుర్తించి వాళ్లకు కూడా రూ. 10వేలు ఇచ్చినందుకు మీకు రుణపడి ఉంటాం.

నాకు 56 సంవత్సరాలు. 13 సంవత్సరాల నుంచి వేట జీవనోపాధి.

మీ పాదయాత్రలో పలాస నియోజకవర్గం బెండి గేటు దగ్గర కలిసాం. మా కష్టాలు మీకు చెప్పాం. అది విని మంచినీళ్లు పేట దగ్గర జెట్టీ నిర్మాణానికి హామీ ఇచ్చారు.

మీరు మాకు గిఫ్ట్ కూడా ఇచ్చారు. పలాస నియోజకవర్గం నుంచి మత్స్యకారుడికి ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వడంతో పాటు మంత్రి పదవి కూడా ఇచ్చారు. మత్స్యకారులం అందరూ మీకు రుణపడి ఉంటాం.

మీరు అప్పుడు అన్నారు నేను ఉన్నాను, నేను విన్నాను అని.

ఎస్ సార్ మీరు ఉన్నారు. అందుకే తక్కువ టైంలో మా చేతికి రూ.10వేలు వచ్చాయి. మా తాతల నుంచి కూడా మాకు చెప్పలేదు ఇలాంటి సాయం గురించి.

మీరు చిన్న కర్ర తెప్పలను కూడా గుర్తించి వాళ్లకు కూడా రూ. 10వేలు ఇచ్చినందుకు మీకు రుణపడి ఉంటాం. గత ప్రభుత్వం టైంలో రూ.4 వేలు ఇస్తామని చెప్పారు .నాకైతే ఎప్పుడూ ఆ డబ్బులు రాలేదు.

సముద్రంలో మరణించిన వారికి గత ప్రభుత్వం రూ. 2 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు, అదెప్పుడు వస్తుందో  రాదో కూడా తెలియదు. మరి మీరు ఇప్పుడు రూ.10 లక్షలు చేసినందుకు మా మత్స్యకారుల తరపున హృదయపూర్వక ధన్యవాదములు.

గతంలో అయిల్ సబ్సిడీ ఇస్తామని ఆ బిల్లులు దగ్గరపెట్టుకోమనేవాళ్లు, డబ్బులు మాత్రం వచ్చేవి కావు, నా దగ్గర ఇప్పటికీ ఆవి ఉన్నాయి. మీరు వచ్చిన తర్వాత ఏ అధికారి దగ్గరకి వెళ్లాల్సిన అవసరం లేకుండా  బంక్ దగ్గరే లీటరుకి రూ.9 కట్ చేసి డీజిల్ పోస్తున్నారు.

పాకిస్తాన్‌లో మా మత్స్యకారులకు చిక్కుకుపోతే మీరే తీసుకొచ్చారు. కోవిడ్ టైంలో గుజరాత్‌లో ఉండిపోయిన మత్స్యకారులను కూడా మీరే బస్సుల్లో తీసుకొచ్చారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మేం చూడలేదు. మీరే ఎల్లకాలం ముఖ్యమంత్రిగా ఉండాలి.

ఎన్.శివయ్య, మత్స్యకారుడు, నిజాంపట్నం గ్రామం, గుంటూరు జిల్లా.

గుజరాత్ రాష్ట్రానికి వెళ్లిన మత్స్యకారులు కోవిడ్ వల్ల ఇబ్బందులు పడుతుంటే.. వారిని బస్సుల్లో తీసుకొచ్చారు.

మీ పక్కన కూర్చోబెట్టుకుని చిరునవ్వుతో వారిని ఇంటికి పంపించారు.

మా మత్స్యకార జాతి యావత్తూ మీకు  రుణపడి ఉంటాం సార్.

సముద్రంలో చేపల వేట నా వృత్తి. మీరు ఈ రోజు నిజాంపట్నం పోర్టు అభివృద్ధికి రూ.451 కోట్లు కేటాయించి మా మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపుతున్నారు.

ఈ పోర్టు అభివృద్ధి చెందితే అక్కడ శీతల గిడ్డంగిలు, ఐస్ ప్లాంట్స్, ఆక్షన్ హాల్స్, విశ్రాంతి భవనాలు నిర్మించాడనికి అవకాశం ఉంటుంది. దీంతో చేపలు బోట్లు ద్వారా తీసుకొచ్చి, త్వరగా దిగుమతి చేసుకుని ఎక్కువ రేటు పొందడానికి అవకాశం ఉంటుంది.

ట్రాలర్లు ద్వారా ట్యూనా ఫిష్ తీసుకొచ్చి, ప్రాససింగ్ చేసి, ప్యాకింగ్  చేసుకుని రవాణా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

మార్కెట్‌లో ఏ రేటు ఉంది తెలుసుకుని, రేటుని బట్టి అమ్ముకోవచ్చు. సరైన రేటు లేకపోతే కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్‌లో నిల్వ చేసుకోచ్చు.

మత్స్యకారులకు కూడా మంచి ఉపాధి అవకాశాలు దొరికి,  జీవితం బాగుంటుంది. గతంలో 60 బోట్లు నిలుపుదల చేసేందుకు అవకాశం ఉంది.  ప్రస్తుతం హార్బర్ అభివృద్ధి వల్ల అదనపు ప్రయోజనాలు ఉంటాయి. ప్రకాశం, కృష్ణా జిల్లా నుంచి కూడా మత్స్యకారులు వస్తారు.

మీ పాదయాత్రలో మా సమస్యలు ఆ రోజు వివరించాం. మీరు ప్రాధాన్యత క్రమంలో  మాకు ఎంతో మేలు చేశారు. దీనివల్ల మత్స్యకారుల ఆర్ధికపరిస్థితిల్లో మార్పులు వస్తాయి.

గత ప్రభుత్వంలో నిజాంపట్నం హార్బర్ అభివృద్ధికి పట్టించుకోలేదు. మీరు మన ప్రభుత్వం రాగానే రూ.451 కోట్లు కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదములు.

గత ప్రభుత్వ హయాంలో బిల్లులు దాచిపెట్టుకుని వాటిని సబ్‌మిట్ చేస్తే సంవత్సరం తర్వాత కొంతమందికే డబ్బు చేరేది. చాలా ఇబ్బంది పడేవాళ్లం. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మీరు  తొలిసారి ప్రపంచ మత్స్యదినోత్సవం రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1 లక్షా 2 వేల పైచిలుకు మత్స్యకారులకు రూ.10వేలు వారి అకౌంట్‌లో జమ చేయడం జరిగింది. ఈ యేడాది కూడా కోవిడ్ ఉన్నా, రాష్ట్రం ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నా మాకు రూ.10 వేలు జమ చేయడం అంటే చరిత్రలో నిల్చిపోయే రోజు. మీకు మరొక్కసారి ధన్యవాదములు.

ఆయిల్ సబ్సిడీ రూ.6 నుంచి రూ.9 కి పెంచారు. ఇది ఆర్ధికంగా మా వాళ్లు అడుగు ముందుకి వేయడమే.

మీరు రైతు భరోసా కేంద్రాల పక్కన మత్స్య మార్కెటింగ్ ఏర్పాటు చేయడం వల్ల, స్థానిక మత్స్యకారులు ప్రజలకు మత్స్య సంపదను అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

మీరు దూరదృష్టితో ఈ ప్రణాళిక సిద్ధం చేశారు, ధన్యవాదములు.

పాకిస్థాన్ జైల్లో మా మత్స్యకారులు చిక్కుకుపోతే వారిని విడిపించారు.

గుజరాత్ రాష్ట్రానికి వెళ్లిన మత్స్యకారులు ఇబ్బందులు పడుతుంటే.. వారిని బస్సుల్లో తీసుకొచ్చి మంత్రులు, అధికారులు కూర్చునే చోట మీ పక్కన మమ్మల్ని కూర్చోబెట్టుకుని చిరునవ్వుతో వారిని ఇంటికి పంపించారు. మా మత్స్యకార జాతి యావత్తూ మీకు  రుణపడి ఉంటాం సార్.

గుంటూరు జిల్లాకు హార్బర్ వల్ల మా ఉపాధి అవకాశాలు పెంచినందుకు మా జిల్లా మత్స్యకారులు, ఆక్వా రైతు     తరపున మీకు ధన్యవాదములు.

కనుమూరి ప్రసాద్, గుడివాడ, కృష్ణ జిల్లా.

మీరు ఆక్వా కల్చర్‌లో అన్ని అంశాలను ఒక గొడుగు కిందకు తెస్తూ... ఆక్వాకల్చర్ అథారిటీ ఏర్పాటు చేయడం వల్ల మా సమస్యలన్నింటికి పరిష్కారం కనపడుతుంది.

చాలా నిజాయితీగా చెపుతున్నా గతంలో ఏ ప్రభుత్వమూ చూడనంత తీవ్రంగా, తీక్షణంగా మీరు సమస్యను చూస్తూ, దాన్ని పరిష్కరిస్తున్నారు.

గత 6 సంవత్సరాలుగా ఆక్వా కల్చర్ చేస్తున్నాం. మీరు గతంలో ఇచ్చిన రూపాయిన్నర కరెంటు వల్ల రైతులకు చాలా ఉపయోగపడింది. ఒకరకంగా ఈ రోజు వరకు రైతులు ప్రాణాలతో ఉన్నారంటే అందుకు

మీరే కారణం. అదే విధంగా మంచి అధిక దిగుబడి వచ్చినప్పుడు కోవిడ్ సమస్య వచ్చింది. అప్పుడు కూడా ప్రభుత్వమే ముందుండి మద్ధతు ధరకి మెటీరియల్ కొనే ఏర్పాటు చేసింది. అది కూడా మాకు పెద్ద సహకారమే.

ప్రస్తుతం గవర్నమెంట్ స్టార్ట్ చేస్తున్న ఆక్వాహబ్‌లు, భవిష్యత్తులో స్టార్ట్ చేయబోతున్న ప్రాససింగ్ యూనిట్లు, జనతా బజార్లు చాలా పెద్ద ఎత్తున ఉపయోగంలో ఉంటాయి.

జనతా బజార్లు ద్వారా లోకల్ మార్కెట్లు క్రియేట్ అయితే రైతు ఎక్స్‌పోర్ట్‌తో పాటు లోకల్ మార్కెట్ కూడా క్రియేట్ చేసుకుంటారు. ఆక్వా కల్చర్‌లో అన్ని అంశాలను ఒక గొడుగు కిందకు తీసుకువచ్చేందుకు ఆక్వాకల్చర్ అథారిటీ ఏర్పాటు చేయడం వల్ల మా సమస్యలన్నింటికి పరిష్కారం కనపడుతుంది. చాలా నిజాయితీగా చెపుతున్నా, గతంలో ఏ ప్రభుత్వమూ చూడనంత తీవ్రంగా, తీక్షణంగా మీరు సమస్యను చూస్తూ, పరిష్కరిస్తున్నారు. ధన్యవాదములు.